



'మేము కూడా చరిత్ర నిర్మించాం' పుస్తకావిష్కరణ


పుస్తక ఆవిష్కరణలో స్వరూపారాణి, మాజీ మంత్రి మాణిక్యవరప్రసాద్ తదితరులు

పాత గుంటూరు: సమానత్వంతోనే దళిత మహిళా సాధికారత వస్తుందని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సీపీఎం హాలులో శనివారం అంబేడ్కర్, జాషువా, పూలే, పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన 'మేము కూడా చరిత్ర నిర్మించాం' పుస్తకాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి ఆవిష్కరించారు. కవి బి. విల్సన్ అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మాణిక్యవరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ దేశంలో ప్రత్యేకించి మహిళల కోసం హిందూ కోడ్ బిల్లు ప్రతిపాదించారన్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడంతో తన కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రతిపక్షంలో కూర్చున్నారని తెలిపారు. కుల నిర్మూలన, కార్మిక ఉద్యమాలలో దళిత మహిళల్ని నాయకులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయ రంగాల్లో విప్లవం తీసుకువచ్చి దళిత మహిళలకు సమాజంలో గౌరవాన్ని తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు బండారు సురేష్ బాబు, డాక్టర్ డి.సి.హెచ్. అంజయ్య, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, ప్రగతి నారీ శక్తి సంఘం అధ్యక్షురాలు పాట్లూరి దేవి, సాహితీవేత్త పి. అశోక్ పాల్గొన్నారు.




నేడు ఆపస్ 'అభ్యాసవర్గ శిక్షణ'

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా శాఖ అభ్యాసవర్గ శిక్షణను ఆదివారం అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన విద్యా విధానం-ఉపాధ్యాయుల పాత్ర, ఉపాధ్యాయుడు-బాధ్యతలు, ఆపస్ కార్యకర్త లక్షణాలు అనే అంశాలపై శిక్షణతో పాటు జాతీయ సమైక్యత-సవాళ్లుపై సదస్సు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ నూతన కార్యవర్గం

పాత గుంటూరు: రింగ్ రోడ్డులోని ఓ హోటల్‌లో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిడికిటి తిలక్‌బాబు, కార్యదర్శిగా నల్లూరి సాంబశివరావు, ట్రెజరర్‌గా కొండపనేని విజయకృష్ణ, సభ్యులు నియమితులయ్యారు. సభలో ముఖ్య అతిథిలుగా ఇన్‌స్టాలేషన్ అధికారి అన్నే రత్నప్రభాకర్, రోటరీ క్లబ్ 3150 మాజీ గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ నూకవరపు మనీషా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులు రాజేశ్వరి, తేజస్విని, పూర్ణ తేజస్విని తదితరులకు రూ. 75 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మద్దినేని సుధాకర్, క్లబ్ అడ్మిన్ పి.వి. సత్యనారాయణ, పాటిబండ్ల శివరంజని, చుక్కపల్లి రమేష్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.










హృదయపూర్వక ధన్యవాదములు
రైతన్నలకు సేవ చేసే భాగ్యం నాకు ప్రసాధించిన
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి,
అందులకు సహకరించిన పార్టీ నాయకులకు
నా హృదయపూర్వక
ధన్యవాదములు తెలియజేస్తూ...
నిమ్మకాయల రాజనారాయణ
ఛైర్మన్ - వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, గుంటూరు